# Telephone Conversation between PM and Prime Minister of Nepal

April 10, 2020

# ప్రధానమంత్రి మరియు నేపాల్ ప్రధానమంత్రి మధ్య టెలిఫోన్ సంభాషణ

ఏప్రిల్ 10, 2020

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి మరియు అతి గౌరవనీయ నేపాల్ ప్రధాని హిజ్ ఎక్సలెన్సీ శ్రీ కె పి శర్మ ఓలికి మధ్య టెలిఫోన్ సంభాషణ జరిగింది.

కొనసాగుతున్న కోవిడ్ -19 సంక్షోభం, ఆ ప్రాంతంలో ఇరు దేశాల పౌరుల ఆరోగ్య మరియు భద్రతకు ఎదురయ్యే సవాళ్ళపై ఇరువురు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. మహమ్మారిని ఎదుర్కోవడానికి వారి వారి దేశాలలో తీసుకున్న చర్యల గూర్చి చర్చించారు.

ప్రధానమంత్రి ఓలి నాయకత్వంలో నేపాల్ ప్రభుత్వం యొక్క సంక్షోభ ప్రతిస్పందన మరియు నిర్వహణను, ఈ సవాలును ఎదుర్కోవడంలో నేపాల్ ప్రజల బలమైన సంకల్పాన్ని ప్రధానమంత్రి మోడి ప్రశంసించారు .

మహమ్మారికి ప్రతిస్పందించడానికి SAARC దేశాలను సమన్వయం చేయడంలో ప్రధానమంత్రి యొక్క చొరవను ప్రధాని ఓలి మరొకసారి ప్రశంసించారు. నేపాల్‌కు భారతదేశం అందించిన ద్వైపాక్షిక సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రపంచ మహమ్మారిని ఎదుర్కోవడంలో నేపాల్ చేసే ప్రయత్నాలకు సాధ్యమైనంత మద్దతు మరియు సహాయాన్ని అందించడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ప్రధాని మోడి పునరుద్ఘాటించారు.

కోవిడ్ -19 పరిస్థితి వల్ల తలెత్తే అన్ని సమస్యలపై తమ నిపుణులు మరియు అధికారులు ఒకరితో ఒకరు సన్నిహితంగా సంప్రదించి, సహకరించాలని ఇరువురు నాయకులు అంగీకరించారు.

ప్రధాని ఓలి మరియు నేపాల్ ప్రజల ఆరోగ్య మరియు శ్రేయస్సు కోసం ప్రధానమంత్రి శుభ ఆకాంక్షలు తెలిపారు.

**క్రొత్త ఢిల్లీ**
**ఏప్రిల్ 10, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.